ప్రజాజ్యోతి తెలుగు జాతీయ పత్రికకు విలేకరులు కావలెను

కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వార్తల్లో నిర్భయంగా ముందుకు దూసుకుపోతున్న ప్రజాజ్యోతి దినపత్రికకు వివిధ మండలాలకు రిపోర్టర్లు కావలెను. బిచ్కుంద. తాడ్వాయి. లింగంపేట, నస్రుల్లాబాద్, మహమ్మద్‌నగర్, పాల్వంచ మండలాలకు రిపోర్టర్‌లు కావలెను.

ఈ క్రింది నెంబర్ ను సంప్రదించండి.

9963891967



జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నిజామాబాద్ కామారెడ్డి




# అద్దె బండ్లతో ఉగాది వేడుకలు

- గ్రామాల్లో కనుమరుగైన ఎడ్లు, ఎడ్ల బండ్లు
- ఎడ్ల పొలాల అమావాస్య రోజు కూడా ఇదే దుస్థితి
- సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకునే ప్రయత్నంలో గ్రామ పెద్దలు
- గిరిజన తండాల నుండి అద్దెకు ఎడ్లు, బండ్లు
- యువతరానికి పండగల విశిష్టతలు తెలపాలనే సంకల్పంలో గ్రామ పెద్దలు



**కామారెడ్డి (ఆర్ సి)**
**బిక్కనూరు, మార్చి 20 (ప్రజాజ్యోతి)**

ఉమ్మడి నిజామాబాద్ జిల్లాల్లో ఒకప్పుడు ఉగాది అంటేనే ఎద్దుల బండ్ల ఊరేగింపు,జడ కొప్పుల ఆట గ్రామాల్లో ప్రత్యేకం. కానీ ప్రస్తుతం తీరు మారింది. ఆధునికత పేరుతో యువత ఉపాధి కోసం వలస బాట పడితే, వ్యవసాయం చేసే రైతుకి సాయం అందించే వారు లేక గొడ్డు, గోదా అమ్ముకుని చాలీచాలని పంటలను పండిస్తూ బ్రతుకు నెట్టుకొస్తున్నారు. కానీ గ్రామాల్లో పెద్ద మనుషులు

-మిగతా 2లో..

# ఈద్గా ఏర్పాట్లపై కమిషనర్ పరిశీలన

## – భద్రత, ట్రాఫిక్‌పై ప్రత్యేక దృష్టి

**నిజామాబాద్ రూరల్ : మార్చి, 20 (ప్రజాజ్యోతి)** రంజాన్ పర్వదినం సందర్భంగా ఈద్గా ప్రాంతాల్లో ముస్లిం సోదరుల సామూహిక ప్రార్థనలు జరగనున్న నేపథ్యంలో నిజామాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీ పి. సాయి చైతన్య ఆర్మూర్ పరిధిలోని అంకాపూర్ ఈద్గా ప్రాంగణాన్ని శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్, పార్కింగ్, భద్రతా ఏర్పాట్లపై నిర్వాహకులు మరియు సంబంధిత అధికారులతో కమిషనర్ సమీక్ష నిర్వహించారు. ప్రత్యేక ప్రార్థనలకు హాజరయ్యే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. పండుగ రోజు పార్కింగ్ ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ట్రాఫిక్ పోలీసులకు సూచించారు. ప్రజలు సౌకర్యవంతంగా, ప్రశాంతంగా ప్రార్థనలు నిర్వహించుకునేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు రంజాన్ పవిత్ర పండుగను కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా జరుపుకోవాలని కమిషనర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ ఏసీపీ వెంకటేశ్వర్ రెడ్డి, ఇన్స్పెక్టర్ పి. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు



# ఎకో టూరిజం ప్రాజెక్టు పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**కామారెడ్డి ప్రతినిధి**
**మార్చి 20(ప్రజాజ్యోతి)**

నిజాంసాగర్ వద్ద అభివృద్ధి చెందుతున్న ఎకో–టూరిజం ప్రాజెక్టు పనులను శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పరిశీలించారు. ప్రాజెక్టులో భాగంగా నిర్మాణంలో ఉన్న డీలక్స్ కాటేజీలు, సూట్ కాటేజీలు, స్పా ‌ఁ యోగా సెంటర్, మెయింటెనెన్స్ బ్లాక్ , రెస్టారెంట్

-మిగతా 2లో..

# పోలీస్ స్టేషన్‌ను ఆకస్మాత్తుగా సందర్శించిన ఎస్పీ

## -రంజాన్ పండుగకు ప్రత్యేక భద్రతపై సూచన ఇచ్చిన ఎస్పీ రాజేష్ చంద్ర



# పోలీస్ స్టేషన్‌ను ఆకస్మాత్తుగా సందర్శించిన ఎస్పీ

**సదాశివనగర్, మార్చి 20 (ప్రజాజ్యోతి)**

రేపు జరగబోయే రంజాన్ పండగను పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా శాంతిభద్రతలు కట్టుదిట్టంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్న నేపథ్యంలో కామారెడ్డి జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర. సదాశివనగర్ పోలీస్ స్టేషన్ ను అకస్మాత్తుగా సందర్శించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో అమలు చేస్తున్న భద్రత ఏర్పాట్లు ను క్షేత్రస్థాయిలో పరిశీలించి అక్కడి అధికారులకు మరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు మసీదులు ప్రార్ధన స్థలాలు మరియు ప్రజలు ఎక్కువగా గుమ్మిగూడే ప్రదేశాల్లో ప్రత్యేక భద్రత చర్యలు చేపట్టాలని అన్నారు. ముఖ్యంగా ట్రాఫిక్ నియంత్రణ రాత్రి పహార బలపరిచే చర్యలు సీసీ కెమెరాల పరిరక్షణను సమర్థవంతంగా వినియోగించుకోవాలని అనంతరం సదాశివనగర్ పోలీస్ స్టేషన్ లో నిర్వహించిన రోల్ కాల్ లో పాల్గొని పండుగ సందర్భంగా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ప్రజలతో స్నేహపూర్వకంగా వ్యవహరించాలని అన్నారు. ఎవరైనా అనుమానాస్పద కార్యకలాపాలు గమనించినట్లయితే వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలని ఆదేశించారు ఈ సందర్భంగా మండల ప్రజలకు ఎస్పీ రాజేష్ చంద్ర. శుభాకాంక్షలు తెలియజేస్తూ రంజాన్ పండుగను శాంతియుతంగా జరుపుకోవాలని పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు అత్యవసర పరిస్థితులు డయల్ 100 సేవలను వినియోగించుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్సై పుష్పరాజ్. పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఇండ్ల సర్వేలో పాల్గొన్న సర్పంచ్ రాసమొల్ల రవి



**కామారెడ్డి రూరల్ మార్చి 20 ప్రజా జ్యోతి**

కామారెడ్డి మండలం నరసన్నపల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన "ప్రజా పాలన ప్రణాళిక" కార్యక్రమం భాగంగా 99 రోజుల ప్రత్యేక సర్వే కార్యక్రమం నిన్న నిర్వహించారు. ఈ సర్వేలో గ్రామ సర్పంచ్ రాసమొల్ల రవి, గ్రామ పంచాయతీ సెక్రటరీ కారబర్ రాజు సక్రియంగా పాల్గొన్నారు. గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శిస్తూ ప్రజల సమస్యలు, అవసరాలు, అభివృద్ధికి సంబంధించిన అంశాలను సేకరించారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు సమర్థంగా అందేలా ఈ సర్వే ఉపయోగపడుతుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామ అభివృద్ధికి స్పష్టమైన ప్రణాళిక రూపొందించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాసమొల్ల రవి మాట్లాడుతూ, ప్రజా పాలన ప్రణాళిక గ్రామ స్థాయిలో ప్రజల అభిప్రాయాలను తెలుసుకొని అభివృద్ధి దిశగా ముందుకు వెళ్లేందుకు ఎంతో ఉపయోగకరమని అన్నారు. గ్రామ ప్రజలు కూడా సర్వేకు సహకరించి తమ అభిప్రాయాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది, వలంటీర్లు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నరసన్నపల్లి గ్రామంలో ఈ సర్వే కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది.

# క్యాసంపల్లి గ్రామంలో బిజెపి గ్రామ కమిటీ ఎన్నిక

**కామారెడ్డి రూరల్ మార్చి 20 ప్రజా జ్యోతి**

కామారెడ్డి మండలం క్యాసం పల్లి గ్రామంలో
మండల అధ్యక్షుడు చందన శ్రీధర్ ఆధ్వర్యంలో గ్రామంలో బీజేపీ గ్రామ కమిటీ ఎన్నికలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంగళ్ శ్యామ్, దేవరాజు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షుడిగా కొండగాని రవీందర్ గౌడ్, బూత్ అధ్యక్షుడిగా సంజీవరెడ్డి, జనరల్ సెక్రటరీగా నరసింహులు ఎన్నికయ్యారు. అలాగే తోట రవి నవీన్ రాము బీజేపీ గ్రామ కమిటీలో కీలక బాధ్యతలు స్వీకరించారు.
కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి గ్రామ స్థాయిలో ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్కార దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. గ్రామ ప్రజలు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు.



## ఆయిల్ ఫామ్ కు బయలుదేరిన రైతులు

కామారెడ్డి రూరల్ మార్చ్ 20 (ప్రజా జ్యోతి)

కామారెడ్డి మండల కేంద్రంలోని ఆయా గ్రామాలలో నుండి ఉత్సాహమైన రైతులు ప్రజా పాలన రైతు ఉత్సవాలలో భాగంగా శుక్రవారం సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం, నర్మేట గ్రామంలో రైతు ఉత్సవాల లో భాగంగా నూతన ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవానికి రైతుల అవగాహన కోసం కలెక్టర్ ఆదేశాలతో జిల్లా వ్యవసాయ అధికారుల ఆదేశాల మేరకు మండలంలోని ఏఈఓ ల ఆధ్వర్యంలో గ్రామంలోని రైతులను ఆయిల్ ఫామ్ కర్మాగారానికి ఆయిల్ ఫామ్ పనితీరు, అవగాహన కొరకు రైతులను ఈ కార్యక్రమానికి తీసుకెళ్లడం జరిగిందని ఏఈఓ దేవేంద్ర తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాల రైతులు ఈ కార్యక్రమానికి బయలుదేరడం జరిగింది.




## ఎకో టూరిజం ప్రాజెక్టు పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్



బ్లాక్ పనులను వేగవంతం చేసి రాబోయే వర్షాకాలానికి ముందే పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. అదనంగా, ప్రాజెక్టుకు సంబంధించిన ఎంట్రీ ఆర్చ్ కోసం తగిన స్థలాన్ని త్వరితగతిన ఖరారు చేయాలని సూచించారు.
ఈ పరిశీలనలో ఏఈఈ (టూరిజం), కాంట్రాక్టర్లు, ఎమ్మార్వో, ఎండిఓ, నీటిపారుదల శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## అద్దె బండ్లతో ఉగాది వేడుకలు



నేటి యువతరానికి ఎడ్లబండ్ల ప్రదర్శన చూపియాలనే కాంక్షతో, దగ్గరలోని గిరిజన ప్రాంతాల వారి నుండి ఎడ్లను, బండ్లను వారు అడిగినంత ధర పెట్టి అద్దెకు తీసుకొచ్చి ఉగాది పండగ ప్రత్యేకతను నేటి తరమ్ యువతకు తెలియజేస్తున్నారు.
పూర్వకాలం నుంచి వస్తున్న సాంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత నేటి తరం యువతపై ఉందని, ప్రతి ఇంటిలో ఒక పశువును పెంచుకునే విధంగా ఆలోచన చేపట్టి, హిందూ సనాతన సాంప్రదాయాలను కాపాడుకోవాలని గ్రామ పెద్దలు యువతకు సూచిస్తున్నారు.

## లింగయ్య పల్లి గ్రామంలో బిజెపి గ్రామ కమిటీ ఎన్నిక

**కామారెడ్డి రూరల్ మార్చి 20 ప్రజా జ్యోతి**

కామారెడ్డి మండలం లింగాయపల్లి గ్రామంలో బీజేపీ గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ అధ్యక్షుడిగా కల్లూరి మైపాల్, ప్రధాన కార్యదర్శిగా సంతోష్, బూత్ అధ్యక్షుడిగా మల్లేశం నియమితులయ్యారు. కార్యకర్తలు, గ్రామ ప్రజల సమక్షంలో జరిగిన ఈ ఎన్నికలు సాఫీగా జరిగాయి. కొత్తగా ఎన్నికైన కమిటీ సభ్యులు పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని, గ్రామ అభివృద్ధి కోసం పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చందన శ్రీధర్ మండల ప్రధాన కార్యదర్శి రవీందర్ పాల్గొన్నారు



## నేడు 17వ శ్రీ హనుమాన్ దీక్ష స్వాముల మహా మండల పూజను విజయవంతం చేయండి

### హాజరుకానున్న పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ దుర్గాప్రసాద్ స్వామీజీ

### అఖిల భారత శ్రీ హనుమాన్ దీక్ష సేవా సమితి పిలుపు

బాన్సువాడ ఆర్ సి మార్చ్ 20 (ప్రజా జ్యోతి)

కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణంలోని శ్రీ శ్రీ శ్రీ జ్ఞాన సరస్వతి ఆలయం ఆవరణలో శనివారం రోజున నిర్వహించే 17వ శ్రీ హనుమాన్ దీక్ష స్వాముల మహా మండల పూజను భక్తులు శ్రీ హనుమాన్ దీక్ష స్వాములు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని అఖిలభారత శ్రీ హనుమాన్ దీక్ష సేవాసమితి గురు స్వాములు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గురుస్వాములు మాట్లాడుతూ మార్చి 21న శనివారం విశ్వశాంతి కొరకు అష్టోత్తర శత కుండాత్మక 108సుందరకాండ పారాయణ సహిత 162 వ శ్రీ హనుమాన్ మహా యజ్ఞం, శ్రీదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం, వడల పూజ మహోత్సవం చేపట్టుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సుందరకాండ పారాయణ సహిత మహా యజ్ఞం మార్చ్ 21 న శనివారం నాడు ప్రారంభమై 22 ఆదివారం మధ్యాహ్నం ఒంటి వరకు నిర్విరామంగా కొనసాగుతుందని



వారు పేర్కొన్నారు. ఈ ఈ కార్యక్రమంలో హనుమాన్ దీక్ష సేవా సమితి బాన్సువాడ ప్రతినిధులు అంబిలిపూర్ రాజు స్వామి, పాలకుర్తి దత్తు స్వామి, సాయ గౌడ్ స్వామి, గోకన్ శంకర్ గౌడ్ స్వామి, తేలి మహేష్ కుమార్ స్వామి,కల్లేటి వెంకటరమణ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## 6 గ్యారంటీలను వెంటనే అమలు చేయాలి

### ఓ బి సి రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్ గౌడ్



కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి మార్చి20

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా శుక్రవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట బీజేపీ జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు అధ్యక్షతన ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఓ బి సి మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్ గౌడ్ మాట్లాడుతూ 6 గ్యారెంటీలు హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఇప్పటికీ వాటిని అమలు చేయడం లేదని వెంటనే వాటిని అమలు చేయాలని డిమాండ్ చేశారు. అర్హులైన పేదలకు అందరికీ ఇళ్లు ఇవ్వాలనీ, జాబ్ క్యాలెండర్ విడుదల చేసి ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీ చేయాలనీ డిమాండ్ చేశారు. అర్హులైన వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు పింఛన్లు ఇవ్వాలనీ డిమాండ్ చేశారు. రైతు భరోసా డబ్బులు వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలనీ అన్నారు. రైతులకు కావలసిన యూరియా తక్షణమే అందించాలనీ అన్నారు. భూ భారతి రెవెన్యూ సదస్సులో రైతులు ఇచ్చిన దరఖాస్తుల పరిష్కారం చేయాలనీ. బకాయి ఉన్న ఫీజు రీయింబర్స్ మెంటు, స్కాలర్షిప్పులను వెంటనే విడుదల చేయాలనీ డిమాండ్ చేశారు.

# ఆశా వర్కర్లు ఆరోగ్య రంగానికి వెన్నెముకలాంటివారు

## ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ

కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి మార్చి 20

కామారెడ్డి పట్టణంలోని శుక్రవారం ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ గారి నివాసంలో
ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ గారు ఆశా వర్కర్లను ఉద్దేశించి మాట్లాడుతూ ఆశా వర్కర్లు ఆరోగ్య రంగానికి వెన్నెముకలాంటివారు. మీ సమస్యలకు మూల కారణం గత ప్రభుత్వం అప్పులు చేసి మా నెత్తి పైన పెట్టాయి అవి సవరించుకుంటూ ముందున్న సమస్యలు తీర్చుకుంటూ ప్రభుత్వాన్ని నడిపిస్తున్నాం. గ్రామీణ స్థాయిలో ప్రజలకు ప్రాథమిక ఆరోగ్య సేవలు అందించడంలో మీ పాత్ర ఎంతో కీలకం. గర్భిణీ స్త్రీల సంరక్షణ నుంచి చిన్నారుల టీకాల వరకు, ప్రతి కుటుంబం ఆరోగ్యంగా ఉండేలా మీరు నిరంతరం కృషి చేస్తున్నారు. ముఖ్యంగా కోవిడ్ మహమ్మారి సమయంలో మీరు ప్రాణాలను సైతం పణంగా పెట్టి సేవలందించారు. మీ సేవలను ప్రభుత్వం ఎంతో గౌరవంగా గుర్తిస్తుంది. మీరు ప్రస్తావించిన సమస్యలు తక్కువ గౌరవ వేతనం, క్రమరహిత చెల్లింపులు, అధిక పనిభారం, ప్రోత్సాహకాలలో జాప్యం వంటి అంశాలు
మీ రోజువారీ జీవనంపై తీవ్రప్రభావంచూపుతున్నాయని మీరు నాకు విన్నవించారు. మీ సమస్యలపై నాకు పూర్తిగా అవగాహన ఉంది. మీరు చేసే పనికి తగిన ప్రతిఫలం అందేలా, ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది,మీ డిమాండ్లలో ముఖ్యంగా కనీస వేతనం పెంపు, స్థిరమైన వేతన వ్యవస్థ, పింఛన్, ఈఎస్ఐ, పీఎఫ్ వంటి సామాజిక భద్రతా పెండింగ్‌లో ఉన్న



ప్రోత్సాహకాలను వెంటనే విడుదల చేయడం వంటి అంశాలను ప్రాధాన్యతగా తీసుకుంటాము. ఈ విషయాలను ఆరోగ్య శాఖ మంత్రితో త్వరలోనే చర్చించి, స్పష్టమైన నిర్ణయాలు తీసుకునేలా కృషి చేస్తాను. అవసరమైతే ముఖ్యమంత్రిదృష్టికిసమస్యలను తీసుకెళ్లి, రాష్ట్ర స్థాయిలో పరిష్కారం దిశగా చర్యలు చేపడతాము. అవసరమైతే అసెంబ్లీలో కూడా ఈ అంశాన్ని ప్రస్తావించి, చర్చించి మీకు న్యాయం జరిగేలా చేస్తాం,మీ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉంది. మీ డిమాండ్లలో న్యాయమైన మరియు ఆమోదయోగ్యమైన అభిమానులను నెరవేర్చలా కృషి చేస్తాను అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐరేని సందీప్ కుమార్, కాంగ్రెస్ కౌన్సిలర్లు నాయకులు సిఐటియు గౌరవ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ముదాం అరుణ్, దశరథ్ సిఐటియు నాయకులు మరియు భారీ సంఖ్యలో ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## సమైక్య భవన నిర్మాణానికి భూమి పూజ

### -10 లక్షల రూపాయల మంజూరు

### -భూమి పూజ చేసిన సర్పంచ్

సదాశివనగర్, మార్చి 19 (ప్రజాజ్యోతి)

సదాశివనగర్ మండలం ఉత్తునూర్ గ్రామంలో మహిళా సమైక్య భవన నిర్మాణానికి గురువారం ఉగాది పర్వదినాన సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్. భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలోని డ్వాక్రా సంఘాల మహిళల స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు. దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి 10 లక్షల రూపాయలు మహిళా సమైక్య భవన నిర్మాణానికి మంజూరు చేశారు గ్రామ సంఘం మహిళలు ఎమ్మెల్యే మదన్మోహన్ రావు. కు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు మహిళా సంఘాల సభ్యులు ఆదయ అభివృద్ధి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని మహిళలను కోరారు గ్రామ సంఘం అధ్యక్షురాలు బలం భాయ్. మాట్లాడుతూ మహిళా సమాఖ్య దవనం మంజూరు చేసినందుకు ఎమ్మెల్యే మదన్మోహన్ రావు. కు మహిళా సంఘాల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. సీసీ భూమయ్య. మాట్లాడుతూ ప్రజా పాలన ప్రణాళికలో భాగంగా మార్చి 30 నుండి ఏప్రిల్ 06 గ్రామస్థాయిలో జరిగే వివిధ కార్యక్రమాలలో మహిళ సమైక్య సభ్యులందరూ పాల్గొని విజయవంతం చేయాలని మహిళలను కోరారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాజయ్య. పాలకవర్గం సభ్యులు గ్రామ సంఘ అధ్యక్షురాలు రజిత. మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఆదిజాంబవంతుని జయంతి

బాన్సువాడ ఆర్ సి/బీర్కూర్ మార్చ్ 20 (ప్రజా జ్యోతి)


బీర్కూర్ మండలంలోని బరంగ్ ఏడ్గి గ్రామంలో మాదిగల మూల పురుషుడు, ఆదిజాంబవంతుని జయంతి వేడుకలను గురువారం బాబూ జగ్జీవన్ రామ్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు అయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఎస్సీ, ఎస్టీ జర్నలిస్ట్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కాదేపురం గంగారాం మాట్లాడుతూ జాంబవంతుడికి మరణం లేదని, మూడు యుగాలపాటు చిరంజీవిగా నిలిచిపోయాడని అన్నారు. అయన వారసత్వంలో తాము జన్మించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రాచకొండ బాలయ్య , బోయి లాలయ్య, రాచకొండ గంగారాం పట్వారి, రాచకొండ అశోక్, రాచకొండ లాలయ్య, రాచకొండ సాయిలు, రాచకొండ గంగాధర్, రాచకొండ జ్ఞానేశ్వర్, బోయి సాయిలు, బోయి చిన్న సాయిలు, బోయి రాములు, బోయి రాము, బోయి జైపాల్, బోయి సుధాకర్, కల్లేటి రవి, బొజ్జ సాయి బాబు, కాదేపురం చిన్న గంగాధర్, బోయి గంగాధర్, బోయి మొగులయ్య, బోయి శ్రీనివాస్, బోయి పోశెట్టి, రాచకొండ భీమయ్య, బస్వాపురం గంగాధర్, బోయి జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా అధికార ప్రతినిధిగా మొహమ్మద్ ఘాజీ

కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి మార్చి20

కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి జిల్లా అధికార ప్రతినిధిగా నియామకం పొందిన మహమ్మద్ ఘాజి ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ ఆలీ ని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఘాజి మాట్లాడుతూతనపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించారని,పార్టీ బలోపేతానికి, కార్యకర్తల సమన్వయానికి మరియు ప్రజా సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. తెలంగాణ పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ , రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు మరియు ప్రజా సంక్షేమ కార్యక్రమాలను గ్రామ స్థాయి వరకు తీసుకెళ్లేందుకు కట్టుబడి ఉంటానని అన్నారు. షబ్బీర్ అలీ మరియు రాష్ట్ర నాయకత్వం తనపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ, పార్టీకి నిబద్ధతతో సేవ చేస్తానని స్పష్టం చేశారు.



# ఊరూవాడా ఉగాది సంబురాలు

**-షడ్రుచులతో ఉగాది పచ్చడి తయారీ**
**-ఆలయాల్లో భక్తుల ప్రత్యేక పూజలు**
**-గ్రామ కూడళ్లు, ఆలయాల్లో పంచాంగ శ్రవణం**





సదాశివనగర్, మార్చి 20 (ప్రజాజ్యోతి)
శ్రీ పరాభావనామ తెలుగు సంవత్సరాది, ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని సదాశివనగర్ మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రజలు ఆనందంగా గడిపారు. గురువారం ప్రజలు ఆనందోత్సహాల మధ్య భక్తిశ్రద్ధలతో ఉగాది వేడుకలు జరుపుకున్నారు. శ్రీ పరాభావనామ సంవత్సరంలో ఇంటిల్లిపాది సుఖ సంతోషాలతో ఉండాలని, అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని, జీవితాల్లో ఒడిదుడుకులు లేకుండా సాఫీగా సాగాలని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈమేరకు ఇళ్లను మామిడి తోరణాలతో అలంకరించి దేవతా మూర్తులకు పూజలు చేశారు. షడ్రుచులతో కూడిన ఉగాది పచ్చడి తయారుచేసి ఒకరికొకరు పంచుకున్నారు. పూర్ణంతో కూడిన బెల్లం, చక్కెర, బెల్లంతో భక్షాలను చేసి కుటుంబ సభ్యులు ఆరగించారు. సాయంత్రం మర్కల్, సదాశివ నగర్, కుప్రియాల్, అడ్లూర్ ఎల్లారెడ్డి, తీర్మాన్ పల్లి, వివిధ గ్రామాలలో సాయంత్రం గ్రామదేవతల ఆలయాల చుట్టూ భారీ ఎత్తున ఎడ్ల బండ్ల ప్రదర్శన నిర్వహించారు. గ్రామాల ఆలయాల్లో అర్చకులు, వేదపండితులు పంచాంగ శ్రవణం నిర్వహించారు. ప్రజలు తమ జాతకాలను అర్చకులతో చూయించుకున్నారు.

**మర్కల్ గ్రామ ప్రత్యేకత:--**

తెలంగాణ రాష్ట్రంలోని కని విని ఎరుగని విధంగా పూర్వకాలం నుండి ఉగాది పండుగను రెండు రోజులు జరుపుకుంటారు పండగ రోజు (మొదటిరోజు) గ్రామ దేవతల ఆలయాల చుట్టూ ఎడ్ల బండ్ల ప్రదర్శన నిర్వహిస్తారు. ఉగాది పండుగ రెండవ రోజు (మరుసటి రోజు ) మర్కల్ గ్రామంలో ఉన్న మల్లన్న గుట్ట సమీపంలో ఎల్లమ్మ ఆలయం గుట్ట కింద ఉన్న హనుమాన్ ఆలయము చుట్టూ గుట్టపై వెలిసిన మల్లికార్జున స్వామి, రామాలయం చుట్టూ ఎడ్లబండ్ల ప్రదర్శన నిర్వహిస్తూ గ్రామ ప్రజలతో పాటు చుట్టూ ఉన్న గ్రామ ప్రజలు ఎడ్లబండ్ల ప్రదర్శనను వీక్షిస్తూ మొక్కులు తీర్చుకుంటూ తీర్థ ప్రసాదాలను స్వీకరిస్తారు ఈ ప్రత్యేకత మర్కల్ గ్రామంలో తెలంగాణలోనే లేనివిధంగా పూర్వకాలం నుండి గ్రామ భక్తులు ఈ ఆచారాన్ని భక్తిశ్రద్ధలతో పాటిస్తుంటారు అంగరంగ వైభవంగా ఉగాది పండగ జరుపుకున్నారు.

## బాధిత కుటుంబాలకు అండగా కౌన్సిలర్ సావిత్రి సత్యం



**కామారెడ్డిటౌన్ మార్చి 20 (ప్రజా జ్యోతి):**
20వ వార్డ్‌లో ఇద్దరు చిన్నారులు సింహాద్రి, విజయ్ కుమార్ అనుకోకుండా బావిలో పడిపోవడంతో ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఈ విషాద ఘటనతో ఆ కుటుంబాల్లో తీవ్ర విషాద వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తూ 20వ వార్డ్ కౌన్సిలర్ కళ్లెం సావిత్రి సత్యం మానవత్వాన్ని చాటుకున్నారు. ప్రతి కుటుంబానికి 25 కిలోల బియ్యం మరియు దాదాపు రూ.1500 విలువ గల కిరాణా సామగ్రిని అందజేసి ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ, ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో బాధిత కుటుంబాలకు తోడుగా నిలవడం మన సమాజ బాధ్యత అని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా అవసరమైతే మరింత సహాయం అందించేందుకు సిద్ధంగా ఉంటామని హామీ ఇచ్చారు. స్థానిక ప్రజలు కౌన్సిలర్ తీసుకున్న ఈ నిర్ణయాన్ని అభినందిస్తూ, బాధిత కుటుంబాలకు ఆమె అందించిన సహాయం కొంతమేరకు ధైర్యాన్ని నింపుతుందని తెలిపారు

## గాంధారి పద్మశాలి సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక



**గాంధారి, మార్చి 20 (ప్రజాజ్యోతి)**
గాంధారి మండల కేంద్రంలోని పద్మశాలి సంఘం నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో సభ్యులు పాల్గొని కొత్త కమిటీని ఎంపిక చేశారు. సంఘ అధ్యక్షుడిగా క్యాతం కృష్ణ, ఉపాధ్యక్షుడిగా సామల రాజు, ప్రధాన కార్యదర్శిగా సామల విజయ్, కోశాధికారిగా తాటిపాముల శివకుమార్, సహాయ కార్యదర్శిగా కొమ్ముల సంజీవ్‌లను ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులను సంఘ పెద్దలు అభినందిస్తూ, సంఘ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు బండి రాజులు, శ్రీనివాస్, సత్యం, శేఖర్, రాజేందర్, సంతోష్, నారాయణ, మారుతి, సాయిలు, సంగయ్య, లక్ష్మినారాయణ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత మెగా ఆరోగ్య వైద్య శిబిరం విజయవంతం





**-స్పెషల్ ఆఫీసర్ సతీష్ యాదవ్. అధ్యక్షతన ప్రారంభం**

**సదాశివనగర్, మార్చి 20 (ప్రజాజ్యోతి)**
కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండల కేంద్రం లో తెలంగాణ ప్రభుత్వం జిల్లా వైద్య, ఆరోగ్యాశాఖ సదాశివ నగర్, ప్రాథమిక ఆరోగ్యకేంద్రం లో మండల, వివిధ గ్రామాల ప్రజలకు ప్రభుత్వం మెరుగైన ఆరోగ్య సేవలు అందించేందుకు నిర్వహిస్తున్న ప్రజపాలన -ప్రగతి ప్రణాళిక 99 రోజుల ఆరోగ్య కార్య క్రమం లో భాగంగా మండల స్పెషల్ ఆఫీసర్ సతీష్ యాదవ్. అధ్యక్షతన శుక్రవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సదాశివనగర్ లో ఉచిత మెగా హెల్త్ ఆరోగ్య క్యాంపు నిర్వహించారు. డీ.మ్ హెచ్.ఓ డాక్టర్ రవీందర్ గౌడ్. మరియు డి.ఎం. హెచ్.ఓ డాక్టర్ రామ్ రెడ్డి. పర్యవేక్షణలో మెగా హెల్త్ క్యాంప్ విజయవంతంగా నిర్వహించారు. ఉచిత మెగా హెల్త్ క్యాంపు కు ఎంపీడీవో సంతోష్ కుమార్, ఎమ్మార్వో సత్యనారాయణ. ఎంపీఓ సురేందర్ రెడ్డి. గ్రామ సర్పంచ్ వంకాయల శిరీష-రవి ఈ క్యాంపు ను ప్రారంభించారు. ఈ మెగా హెల్త్ క్యాంపు లో పాల్గొన్న ప్రత్యేక వైద్య నిపుణులు డాక్టర్ సురేఖ. శ్రీ రోగ నిపుణురాలు డాక్టర్ రియా. శిశు వైద్యులు డాక్టర్ నాగార్జున్.కంటి వైద్య నిపుణులు డాక్టర్ కార్తీక్, దంత వైద్యులు డాక్టర్ అనిల్. రోగులకు ప్రత్యేక వైద్య సేవలు చేసి అవసరమైన పరీక్షలు నిర్వహించి రోగులకు మందులు పంపిణీ చేశారు. మొదలైన డాక్టర్స్ పాల్గొని వివిధ గ్రామల ప్రజలకు వివిధ వైద్య సేవలు అందించారు. ఆరోగ్య మిషన్ -99 రోజుల కార్యక్రమంలో నిర్వహించిన ప్రత్యేక వైద్య శిబిరంలో అవసరమైన వారికీ వైద్య పరీక్షలు నిర్వహించి మందులు ఉచితంగా పంపిణి చేయడం జరిగింది. మొత్తం ఓ.పి ల సంఖ్య 230 రక్త పరీక్షలు 36 పై స్థాయి ఆసుపత్రులకు రిఫరెన్స్ 72 మంది రోగులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పాలకవర్గ సభ్యులు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా మెగావత్ మోహన్ నాయక్ నియామకం

**గాంధారి, మార్చి 20 (ప్రజాజ్యోతి)**
జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా గాంధారి మండలంలోని లొంక తండాకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు మెగావత్ మోహన్ నాయక్‌ను నియమిస్తూ పార్టీ అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మోహన్ నాయక్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఆలే, జిల్లా మరియు రాష్ట్ర నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలను నిబద్ధతతో నిర్వహిస్తూ, పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. పార్టీ అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తానని తెలిపారు.



## ఆయిల్ ఫామ్‌కు బయలుదేరిన రైతులు

**రామారెడ్డి మార్చ్ 20 (ప్రజా జ్యోతి)**
రామారెడ్డి మండల కేంద్రంలోని ఆయా గ్రామాలలో నుండి ఉత్సాహమైన రైతులు ప్రజా పాలన రైతు ఉత్సవాలలో భాగంగా శుక్రవారం సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం, నర్మేట గ్రామంలో రైతు ఉత్సవాల లో భాగంగా నూతన ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవానికి రైతుల అవగాహన కోసం కలెక్టర్ ఆదేశాలతో జిల్లా వ్యవసాయ అధికారుల ఆదేశాల మేరకు మండలంలోని ఏఈఓ ల ఆధ్వర్యంలో గ్రామంలోని రైతులను ఆయిల్ ఫామ్ కర్మాగారానికి ఆయిల్ ఫామ్ పనితీరు, అవగాహన కొరకు రైతులను ఈ కార్యక్రమానికి తీసుకెళ్లడం జరిగిందని ఏఈఓ రాకేష్ తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాల రైతులు ఈ కార్యక్రమానికి బయలుదేరడం జరిగింది.



# తాను నాయక్ త్యాగం గుర్తించాలి

## – గిరిజన సంఘం డిమాండ్

**గాంధారి మార్చి 20 (ప్రజాజ్యోతి)**

భూమికోసం, భుక్తికోసం, వెట్టి చాకిరి విముక్తికోసం సాగిన తెలంగాణ సాయుధ పోరాటంలో దొడ్డి కొమురయ్య వీరమరణం అనంతరం రెండో దశ పోరాటాన్ని ముందుండి నడిపిన నాయకుడు కామ్రేడ్ తాను నాయక్ అని గిరిజన సంఘం నాయకులు తెలిపారు. 1950 మార్చి 20న విష్ణూర్ దేశ్ముఖ్ నర్సింగ్ రావు దొరల చేతిలో తాను నాయక్‌ను బండి చక్రాలకు కట్టి తుపాకీతో కాల్చివేయడం జరిగినట్లు వివరించారు. గిరిజనుల హక్కుల కోసం ప్రాణత్యాగం చేసిన మహావీరులను ప్రభుత్వం విస్మరించడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. జనగామ జిల్లా ముంద్రాయి గ్రామానికి చెందిన తాను నాయక్ గిరిజనులకు భూమి హక్కులు సాధించడంలో కీలక పాత్ర పోషించారని కొనియాడారు. ఆయన కుటుంబ సభ్యులంతా సాయుధ పోరాటంలో పాల్గొన్నారని గుర్తు చేశారు. ఆయన ఆశయ సాధన కోసం గిరిజనులు ఐక్యంగా పోరాటంలోకి రావాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం గిరిజన ఆదివాసుల భూములను ఆక్రమించేందుకు ప్రయత్నాలు చేస్తున్నదని ఆరోపిస్తూ, సాగునీరు, తాగునీటి సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తోందని విమర్శించారు. పథకాల పేరుతో ఓట్లు కోరడం తప్ప గిరిజన అభివృద్ధికి సరైన చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. గిరిజన



అభివృద్ధి కోసం రాబోయే బడ్జెట్ సమావేశాల్లో కనీసం రూ. 30 వేల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. అలాగే ఇప్పపువ్వు చెట్ల పెంపకానికి ప్రోత్సాహం ఇచ్చి, గిరిజనులకు వాటిపై హక్కులు కల్పించాలని కోరారు. ఈ లక్ష్యాల సాధన కోసం గిరిజన సంఘం పోరాట కార్యాచరణను సిద్ధం చేసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రకాష్ నాయక్, దేవ్ సింగ్ నాయక్, పోమ నాయక్, సూర్య నాయక్, మోతిలాల్ నాయక్, శంకర్ నాయక్ తదితర తండా నాయకులు పాల్గొన్నారు.

# లింగయ్యపల్లిలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ పంపిణీ

**కామారెడ్డి రూరల్ మార్చి 20 ప్రజా జ్యోతి**

కామారెడ్డి మండలం లింగయ్యపల్లి గ్రామంలో దుమల చిన్న మల్లయ్య కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం రిలీఫ్ ఫండ్) ద్వారా అందించిన చెక్కును గ్రామ సర్పంచ్ రాజయ్య ఉపసర్పంచ్ తోట శిరీష భూపతి చేతుల మీదుగా అందజేశారు. మొత్తం రూ. 53,500 విలువైన ఈ చెక్కును బాధిత కుటుంబానికి అందజేయడం జరిగింది.

ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు ఉపశమనం కలుగుతుందని పేర్కొన్నారు. ఈ నిధులు అవసరమైన వారికి సమయానికి అందడం చాలా ముఖ్యమని, గ్రామ ప్రజలు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

అలాగే ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడం గ్రామ పంచాయతీ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో కూడా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు చేరేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులు, గ్రామ పంచాయతీ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. బాధిత కుటుంబ సభ్యులు ఈ సహాయం అందించినందుకు



ప్రభుత్వానికి మరియు గ్రామ సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం గ్రామంలో ప్రభుత్వంపై విశ్వాసాన్ని పెంపొందించడమే కాకుండా, అవసరంలో ఉన్న వారికి అండగా నిలిచే సంకల్పాన్ని మరోసారి చాటిచెప్పింది.

# ప్రకృతి రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత




### ఘనంగా 'ప్రపంచ పిచ్చుకల దినోత్సవం'

**గాంధారి, మార్చి 20 (ప్రజాజ్యోతి)**

పర్యావరణ సమతుల్యతలో కీలక పాత్ర పోషిస్తున్న పిచ్చుకల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని గాంధారి ఫారెస్ట్ రేంజ్ అధికారిణి హేమ చందన పిలుపునిచ్చారు. గాంధారి మండలం పొతంగల్ కలాన్ గ్రామంలో శుక్రవారం 'ప్రపంచ పిచ్చుకల దినోత్సవం' సందర్భంగా విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, అంతరించిపోతున్న పిచ్చుకల జాతులను కాపాడుకోవాల్సిన అవసరాన్ని వివరించారు. ఆధునిక జీవనశైలి, సెల్‌ఫోన్ టవర్ల రేడియేషన్, గూళ్లు కట్టుకునే స్థలాల కొరత కారణంగా పిచ్చుకలు కనుమరుగవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పిచ్చుకలతో పాటు అడవులు, అడవి జంతువులను సంరక్షించడం కూడా ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. అడవుల్లో కార్చిచ్చు వల్ల జరిగే నష్టాలను బ్యానర్ల ద్వారా ప్రదర్శిస్తూ, ప్రజల్లో అవగాహన కల్పించారు. "చిన్నారి పిచ్చుకల కిలకిల రావాలు మళ్లీ వినిపించాలంటే మన ఇళ్ల ఆవరణలో వాటికి ఆహారం, నీరు ఏర్పాటు చేయాలి" అని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ సునీత, ప్రతిభ, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ సుస్మిత, అటవీ శాఖ సిబ్బంది, పొతంగల్ సర్పంచ్ వడ్ల అనుశ్రీ–బాల్రాజ్, గ్రామ కమిటీ సభ్యులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# గౌరారం గ్రామంలో విద్యుత్ సమస్యకు శాశ్వత పరిష్కారం



**గాంధారి, మార్చి 20 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండలంలోని గౌరారం గ్రామంలో ఎన్నో సంవత్సరాలుగా కొనసాగుతున్న విద్యుత్ సమస్యకు ఎట్టకేలకు శాశ్వత పరిష్కారం లభించిందని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఎమ్మెల్యే మదన్ మోహన్ చొరవతో సమస్య పరిష్కారమైందని గ్రామస్తులు వెల్లడించారు. గ్రామంలో విద్యుత్ స్తంభాలు సరైన ఎత్తులో లేకపోవడంతో వడ్ల కొనుగోలు సమయంలో లారీలు స్తంభాలకు తగిలేవి. దీంతో ప్రతి సారి విద్యుత్ ఎల్సీ తీసుకోవాల్సి వచ్చేది. ఫలితంగా గ్రామంలో తరచూ విద్యుత్ అంతరాయం ఏర్పడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే స్పందించి కామారెడ్డి జిల్లా ఎస్. ఈ అధికారులతో మాట్లాడి త్వరితగతిన పరిష్కారం చూపాలని ఆదేశించారు. అధికారులు వెంటనే పనులు ప్రారంభించి కొత్త విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేశారు. అలాగే విద్యుత్ తీగలను సరైన ఎత్తుకు లాగి సర్దుబాటు చేశారు. కార్మికులు కష్టపడి పనులను సకాలంలో పూర్తి చేయడంతో గ్రామంలో ఏళ్ల నాటి సమస్య పూర్తిగా తొలగిపోయింది. సమస్యను త్వరితగతిన పరిష్కరించిన ఎమ్మెల్యే మదన్ మోహన్‌కు గ్రామ ప్రజలు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## సింగిల్ విండో సీఈఓను పరామర్శించిన మాజీ జెడ్పిటిసి



**సదాశివనగర్, మార్చి 20 (ప్రజాజ్యోతి)**

కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం పద్మాజీ వాడి సింగిల్ విండో సీఈవో ను పరమర్శించిన మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు. అనారోగ్యానికి గురై న దేవేందర్ ను ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలవగానే ఆయనను ప్రమర్శించారు ఆయన ఆరోగ్య పరిస్థితి మెరుగుపడేలా వైద్యం అందించాలని వైద్యులతో చర్చించారు ఏమి ఆధర్య పడవద్దు తెలుగు నూతన సంవత్సర ఆశీస్సులు నీవెంట ఉంటాయని వెంటనే కోలుకుంటావని ధైర్యాన్ని నింపాడు ఈయన వెంట బొంపల్లి గ్రామ సర్పంచ్ శ్రీనివాస్. మాజీ సర్పంచ్ రవీందర్ గౌడ్. మాజీ సింగిల్ విండో చైర్మన్ గంగాధర్. రాజు తదితరులు పాల్గొన్నారు

## కామారెడ్డిలో ఘనంగా ఉగాది వేడుకలు.

**కామారెడ్డి ప్రతినిధి మార్చి 20. (ప్రజాజ్యోతి)**

కామారెడ్డి పోలీస్ స్టేషన్‌లో శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది వేడుకలు ఉత్సాహంగా సాగాయి. ఈ సందర్భంగా ప్రజా జ్యోతి పత్రిక తరపున హరీష్ పోలీస్ అధికారులకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు.

శాంతిభద్రతల పరిరక్షణలో నిరంతరం శ్రమిస్తున్న పోలీస్ శాఖకు, ఉగాది పండుగ కొత్త ఉత్సాహాన్ని ఇవ్వాలని ఆకాంక్షిస్తూ ప్రజాజ్యోతి పత్రిక తరపున హరీష్ వారికి పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.



# ఇస్రోజీవాడిలో ఇఫ్తార్ విందు అందజేసిన సర్పంచ్





**కామారెడ్డి రూరల్ మార్చి 20 ప్రజా జ్యోతి**

కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామంలో పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఇఫ్తార్ విందు కార్యక్రమం ఘనంగా, ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగింది. ముస్లిం సోదరులు ఎంతో భక్తి శ్రద్ధలతో ఉపవాసాలు నిర్వహిస్తూ, సాయంత్రం సమయానికి ఉపవాస విరమణ చేసుకునే ఈ ప్రత్యేక సందర్భాన్ని గ్రామ ప్రజలందరూ కలిసి ఒక పండుగలా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిందం మల్లేష్ ముఖ్య అతిథిగా పాల్గొని ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసం మనిషిలో సేవా భావం, క్రమశిక్షణ, సహనం, దయ వంటి విలువలను పెంపొందిస్తుందని తెలిపారు. మతాలు వేరు అయినా మనందరం ఒకటే అన్న భావనతో జీవించాల్సిన అవసరం ఉందని, గ్రామంలో ఇలాంటి ఐక్యత కార్యక్రమాలు జరగడం అభినందనీయమని అన్నారు.అలాగే గ్రామంలో మత సామరస్యాన్ని కాపాడటంలో ప్రతి ఒక్కరి పాత్ర ఎంతో ముఖ్యమని, పరస్పర గౌరవం,సహకారం ఉంటే గ్రామ అభివృద్ధి వేగంగా జరుగుతుందని పేర్కొన్నారు. ఈ ఇఫ్తార్ విందు ద్వారా యువతకు కూడా మంచి సందేశం వెళ్తుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు షేక్ యాసిన్, అనిప్, మక్బుల్, అజిత్ రాజు తదితర ప్రముఖులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ సర్పంచ్ చిందం మల్లేష్ గ్రామ ప్రజలతో కలిసిమెలిసి ఉండటం ఎంతో ఆనందంగా ఉందని, ప్రతి సంవత్సరం ఇలాంటి కార్యక్రమాలు మరింత విస్తృతంగా నిర్వహించాలని కోరుకున్నారు.గ్రామంలోని వివిధ వర్గాలకు చెందిన ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని, ఇఫ్తార్ విందులో పాల్గొని సౌహార్ద వాతావరణాన్ని మరింత బలపరిచారు. చిన్న పిల్లలు, యువకులు, వృద్ధులు అన్న తేడా లేకుండా అందరూ కలిసి విందును ఆస్వాదించారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి గ్రామం సుఖశాంతులతో అభివృద్ధి చెందాలని దేవుని ప్రార్థించారు. ఈ కార్యక్రమం ద్వారా ఇస్రోజీవాడి గ్రామం మత సామరస్యానికి ఆదర్శంగా నిలిచిందని, పరస్పర ప్రేమ, ఐక్యతే నిజమైన శక్తి అని మరోసారి నిరూపితమైంది. ప్రజలు ఇలాంటి కార్యక్రమాలు తరచుగా నిర్వహించాలని అభిలషిస్తూ కార్యక్రమం ముగిసింది.

# ఘనంగా ఉగాది వేడుకలు

## -సంబరాల్లో పాల్గొన్న సర్పంచ్ ఉమర్





**సదాశివనగర్ మార్చి 20 (ప్రజా జ్యోతి)**

ధర్మారావుపేట్ గ్రామంలో ఉగాది పర్వదినం సందర్భంగా సంప్రదాయ వైభవం ప్రతిఫలించింది. గ్రామంలో ఎడ్లబండ్ల ఊరేగింపును ఘనంగా నిర్వహించగా, గ్రామమంతా పండుగ శోభతో కళకళలాడింది. రంగురంగుల అలంకరణలతో సిద్ధం చేసిన ఎడ్లబండ్లు గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ఊరేగుతూ స్థానికులను ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఊమర్. పాల్గొని ఎడ్లబండ్ల ప్రదర్శన ప్రారంభించారు. అనంతరం గ్రామంలోని ప్రధాన ఆలయాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో ఉగాది పండుగను జరుపుకున్నారు. చిన్నపిల్లల నుంచి పెద్దల వరకు అందరూ ఉత్సాహంగా పాల్గొని పండుగను మరింత ఆనందంగా మార్చారు.గ్రామ ప్రజలు సంప్రదాయ వస్త్రధారణలో పాల్గొని, పల్లె సంస్కృతి, ఆచారాలను ప్రతిబింబిస్తూ ఈ వేడుకను ఘనంగా నిర్వహించారు. ఊరేగింపు సందర్భంగా భక్తి గీతాలు, హారతులతో పండుగ వాతావరణం నెలకొంది.

ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు మరియు ఇతర ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉగాది పండుగను ఐక్య భావంతో జరుపుకున్నారు.

# చెరువు పూడిక తీత పనులను పరిశీలించిన సర్పంచ్ ఆకుల శ్యాం కుమార్

కామారెడ్డి మండలం కోటలపల్లి గ్రామంలో ఉపాధి హామీ పథకంలో భాగంగా చేపట్టిన చెరువు పూడిక తీత పనులను గ్రామ సర్పంచ్ ఆకుల శ్యాం కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పనుల పురోగతిని తెలుసుకుని, కూలీలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.





గ్రామ అభివృద్ధికి చెరువుల పునరుద్ధరణ ఎంతో ముఖ్యమని, వర్షపు నీటిని నిల్వ ఉంచేందుకు ఈ పనులు ఉపయోగపడతాయని సర్పంచ్ పేర్కొన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామ ప్రజలకు ఉపాధి కల్పించడం తో పాటు, పర్యావరణ పరిరక్షణకు కూడా ఇది దోహదపడుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, ఉపాధి కూలీలు, ఉప సర్పంచ్, గ్రామపంచాయతీ సెక్రెటరీ దేవలక్ష్మి మరియు పాలకవర్గ సభ్యులు ఉంచేందుకు. పనులు నాణ్యతతో పూర్తి చేయాల ని, ప్రభుత్వం లక్ష్యాలకు అనుగుణంగా కొనసాగించాలని సర్పంచ్ సూచించారు.

# రంజాన్ వేడుకల ఏర్పాట్ల పరిశీలించిన మున్సిపల్ చైర్మన్



**నాగిరెడ్డిపేట్(ఎల్లారెడ్డి),మార్చి20(ప్రజాజ్యోతి):**

నేడు రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోనీ సోమార్ పేట్ బేస్ పక్కన గల ఈద్గా వద్ద ముస్లిం సోదరులు ప్రార్థనలు చేసే స్థలాన్ని శుక్రవారం మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ సందర్శించి పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం సోదరుల ప్రార్థన కు తగు ఏర్పాట్లు పూర్తి చేయాలని మున్సిపల్ సిబ్బందికి సూచించారు ఆయనతోపాటు కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు కురుమ సాయిబాబా, కౌన్సిలర్లు గాదె తిరుపతి,రఫిక్ ,గఫర్, నాయకులు,మత్తమాల,ప్రశాంత్ గౌడ్,జక్కుల సంతోష్ కుమార్,అయూబ్, తదితరులు పాల్గొన్నారు.

# పిచ్చుకల డే కార్యక్రమాన్ని నిర్వహించిన ఫారెస్ట్ ఆఫీసర్




**ఇందల్వాయి( ప్రజా జ్యోతి న్యూస్) మార్చ్, 20**

కిందల్వాయి మండల కేంద్రంలో పక్షుల సంరక్షణపై అవగాహన పెంపొందించేందుకు ఫారెస్ట్ శాఖ ఆధ్వర్యంలో. పిచ్చుకల డే. ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సెక్షన్ ఆఫీసర్ సురేంద్ర బీట్ ఆఫీసర్ రాకేష్ ప్రశాంత్ సమన్యాయంతో చేపట్టారు. ఈ సందర్భంగా మన పక్షులను. మనం రక్షించుకోవాలి అనే నినాదంతో మండల కేంద్రంలోని ప్రధాన వీధుల మీదుగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు స్థానిక ప్రజలు అడవి శాఖ సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. పర్యావరణ సమ తూల్యాతాకు పక్షులు ఎంత ముఖ్యమో వివరించి వాటి సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అధికారులు తెలియజేశారు. ఫారెస్ట్ ఆఫీసర్ రవి మోహన్ బట్ మాట్లాడుతూ. నగరికరణ కాలుష్యం చెట్ల కొరత కారణంగా పిచ్చుకల సంఖ్య తగ్గిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. పక్షులకు ఆహారం నీరు అందించేలా ఇంటి వద్ద చిన్న గుళ్ళు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీటా ఆఫీసర్ గణేష్ సందీప్. మహేష్. ప్రవీణ్. దిలీప్. భాస్కర్. తదితరులు పాల్గొన్నారు



# జనసంద్రమైన నల్ల పోచమ్మ జాతర

## – ఆకట్టుకున్న ఫలహారం బండి ఊరేగింపు

**నాగిరెడ్డిపేట్,మార్చి20(ప్రజాజ్యోతి):**

నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలోని ఉగాది పండుగను సందర్భంగా నల్ల పోచమ్మ జాతర ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం నల్ల పోచమ్మ తల్లికి బోనాల పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ బోనాల పండుగలో భాగంగా ఫలహారం బండి ఊరేగింపు కార్యక్రమాన్ని గ్రామా సర్పంచ్ వంశీగౌడ్ ఆధ్వర్యంలో అంగరంగా వైభవంగా నిర్వహించారు.
మండల కేంద్రంలోని సుభాష్ చంద్రబోస్ కాలనీ నుండి భారీ ఫలహార బండి ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు.ఈ బోనాలు పండుగకు మాజీ ఎమ్మెల్యే





జాజాల సురేందర్ ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా తీసుకోవచ్చిన ఫలహారం బండి ఊరేగింపు ముందు పోతురాజులు,వివిధ వేషధారణలు,కళాకారుల ప్రదర్శనలు,నృత్యాలు చూపరులను ఆకట్టుకున్నాయి. చీనూర్,బంజారా,గోపాల్ పేట్ గ్రామానికి చెందిన మహిళలు ప్రత్యేకంగా అలకరించిన బోనాలతో ఫలహారం బండిలో అమ్మవారిని ఊరేగించి మొక్కులు చెల్లించుకున్నారు.దింతో భక్తులతో ఆలయ పరిసరాలు జనసంద్రమయ్యాయి. పోచమ్మ తల్లి నామస్మరణంతో మారుమోగింది.వేలాది మంది భక్తుల మధ్య కొనసాగిన ఈ ఊరేగింపు కనుల పండువగా కొనసాగింది.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జనార్దన్



గౌడ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ప్రతాప్ రెడ్డి,వివిధ గ్రామాల సర్పంచులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# వడగళ్ల వానతో వరి పంట నాశనం -- రైతుల ఆవేదన

**నిజామాబాద్ రూరల్ మార్చి 20 (ప్రజా జ్యోతి)**

నిజామాబాద్ జిల్లా రూరల్ సిరికొండ మండలంలోని రావుట్ల గ్రామంలో శు క్రవారం తెల్లవారుజామున సుమారు 3.30 గంటల సమయంలో కురిసిన వడగళ్ల వాన రైతులను తీవ్రంగా కలిచివేసింది. ముఖ్యంగా రావుట్ల--పిప్పిరి మార్గం పరిసర ప్రాంతాల్లో కురిసిన ఈ అకాల వర్షం, వడగళ్ల ప్రభావంతో వరి పంట భారీగా దెబ్బతిన్నది.కోతకు సిద్ధంగా ఉన్న వరి పంటపై వడగళ్ల వాన పడటంతో గింజలు నీలబడి పంట పూర్తిగా నష్టపోయినట్లు రైతులు వాపోతున్నారు. ఎంతో కష్టపడి పండించిన పంట చేతికి వచ్చే సమయానికే నాశనం కావడంతో రైతులు కన్నీరు మున్నీరవుతున్నారు.పంట నష్టంతో ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, వెంటనే సంబంధిత అధికారులు గ్రామాన్ని సందర్శించి పూర్తి స్థాయిలో సర్వే నిర్వహించాలని రైతులు కోరుతున్నారు. నష్టపోయిన పంటకు తగిన పరిహారం అందించి ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు చేతికి వచ్చిన పంట చేజారిపోవడంతో మండలంలోని రైతుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది.



ప్రభుత్వం త్వరితగతిన స్పందించి రైతులకు అండగా నిలవాలని వారు ఆశిస్తున్నారు. 8

# మధ్యాహ్న భోజనాన్ని ఆకస్మిక తనిఖీ నిర్వహించిన ఎమ్మార్వో



ఇందల్వాయి ( ప్రజా జ్యోతి న్యూస్ ) మార్చ్. 20

ఇందల్వాయి మండలంలోని ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్లో మధ్యాహ్న భోజనాన్ని ఎమ్మార్వో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. విద్యార్థులకు అందిస్తున్న ఆహారం వసతులపై ఆయన ప్రత్యేక దృష్టి సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు అందిస్తున్న టిఫిన్ భోజనాల నాణ్యతను పరిశీలించి నా ఎమ్మార్వో పౌష్టిక ఆహారం సరైన ఆహారం అందించాలని అధికారులకు సూచించారు. విద్యార్థులు ఆరోగ్య దృష్ట్యా సమయానికి ఆహారం ఇవ్వడం అత్యంత ప్రాముఖ్యమని పేర్కొన్నారు. అలాగే ఆహార పదార్థాలు నాణ్యత పరిశుభ్రతపై ఎలాంటి రాజీ పడకుండా చర్య తీసుకోవాలని వంటగది నిర్వహణలో క్రమం తప్పకుండా పరివేక్షించాలని ఆదేశించారు విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు ఆరోగ్యమైనా ఆహారం అందించడం ప్రభుత్వం లక్ష్యం అని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఆర్ఐ గంగ ప్రసాద్ స్కూల్ టీచర్స్ ప్రిన్సిపాల్ విద్యార్థులు పాల్గొన్నారు



# పనులు ఆలస్యం పై ఆగ్రహం వ్యక్తం చేసిన సర్పంచ్ చింతల కిషన్



**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి న్యూస్ ) మార్చ్. 20**

ఇందల్వాయి మండల కేంద్రంలోని రైల్వే పనుల ఆలస్యంపై స్థానిక ప్రజలు ప్రజాప్రతినిలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ధర్పల్లి భీమ్గల్ వెళ్లే ప్రధాన రహదారిపై గతంలో రైల్వే శాఖ వేసిన పట్టాలు దెబ్బతినడంతో వాటిని మరమ్మతుల కోసం పనులు ప్రారంభించారు. ఈ పనులు ఐదు రోజుల్లో పూర్తి చేస్తామని అధికారులు ప్రకటించినప్పటికీ. ఇప్పటికి పది రోజులు గడిచిన పనులు పూర్తి కాలేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. రైల్వే పనులు ఆలస్యంతో రాకపోకలకు త్రీవ అంతరాయం కలుగుతుందని. ప్రజలు నిత్యవసరాలకు వెళ్లడం ఇబ్బందులు పడుతున్నారని ఆయన తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు ఉద్యోగులు వ్యాపారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. ఈ విషయమై రైల్వే సూపర్వైజర్ సుధాకర్ తో సర్పంచ్ మాట్లాడగా పనులు త్వరగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు ఈరోజు సాయంత్రం వరకు పనులు పూర్తి చేస్తామని రైల్వే అధికారులు చెప్పినట్లు వెల్లడించారు. ప్రజలు మాత్రం వెంటనే పనులు పూర్తి చేసి రహదారిని సాధారణ రాకపోకలకు అనుకూలంగా మార్చాలని కోరుతున్నారు అధికారులు వచ్చిన హామీ నెరవేర్చాలని సర్పంచ్ అన్న ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ మెంబర్ చాంద్ పాషా గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు



# జడకోప్పు కోలాటం తెల్లారితే ఒళ్లంతా నొప్పులనీ పోరాటం





**ధర్పల్లి: మార్చి/ 20(ప్రజా జ్యోతి)**

తర తరాల నుంచి ఈ జడకొప్పు కోలాటం ప్రతి కులం కు సంబంధించిన వ్యక్తులు ఈ కార్యక్రమం నిర్వహిస్తుండేవారు కానీ ఉన్నత విద్యను అభ్యసించటానికి యువకులు దూర ప్రాంతాలకు వెళ్లి నివాసం ఉంటున్న వారికి ఇప్పుడు కోలాటం ఆడటం లేకుండా పోయింది కొందరు జరుపుకుంటున్నారు ఇప్పుడు ఒక రెండు కులాలకు చెందిన వ్యక్తులు మాత్రమే శ్రద్ధతో ఆ పండుగను జరుపుకుంటున్నారు ఏది ఏమైనా ఉగాది పండుగను ఘనంగా జరిపి ఈ ఉగాది పండుగ సందర్భంగా హనుమాన్ మందిర్ లో పంచాంగ శ్రవణం ప్రతి సంవత్సరం నిర్వహిస్తారు అలాగే ఇప్పుడు కూడా నిర్వహించారు దాంట్లో భాగంగా వర్షాలు చాలా అధికంగానే ఉన్నాయి పంట పండుతుంది అని పంతులు పురోహితులు తెలియజేశారు అనంతరం పేరు మీద రాశిని చూసి రాశి కి ఉన్న లక్షణాలు తెలియజేశారు ఉగాది అంటేనే హిందువులకు మొట్టమొదటి పండుగ ఆ పండుగలో చిన్న పిల్లలకు నుంచి పెద్ద పిల్లలకు పెద్దవారికి కొందరు ఒక రకమైన డ్రెస్సులు వేసుకొని ఆకర్షించబడాలని అలా చేస్తూ ఉంటారు

# ఉప్లూర్ ఏకలవ్య నగర్ కాలనీకి తాగునీటి సమస్య పరిష్కరించిన సర్పంచ్

**కమ్మర్ పల్లి మార్చ్ 20,ప్రజా జ్యోతి.**

కమ్మర్ పల్లి మండలం ఉప్లూర్ గ్రామంలోని ఏకలవ్య నగర్ కాలనిలో గత కొన్నేళ్లుగా తాగునీటి సమస్యల వలయంలో చిక్కుకొని కొట్టుమిట్టాడుతున్న పరిస్థితి, ఈ పరిస్థితి సర్పంచ్ ఏనుగందుల శైలేందర్ దృష్టికి తీసుకువెళ్లడంతో తక్షణమే స్పందించి బోర్ వేయించి ఈరోజు మోటార్ బిగించి నీటిని విడుదల చేయడం జరిగింది, దీనితో ఇక ఏకలవ్య నగర్ కాలని లో ఏ పరిస్థితి లో కూడా నీటి సమస్య ఉండదని కాలనీ వాసులు ఆనందం వ్యక్తం చేశారు,నీటి సమస్య గురించి చెప్పగానే తక్షణమే స్పందించి మా తాగునీటి సమస్య పరిష్కారం చేసినందుకు గ్రామ సర్పంచ్ ఏనుగందుల శైలేందర్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు,ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఏకలవ్య నగర్ కాలనిలో కొన్ని సంవత్సరాల నుండి ఉన్న నీటి సమస్య తీర్చినందుకు చాలా ఆనందంగా ఉంది,గ్రామంలో మౌలిక సదుపాయాల కోసం, వేసవికాలంలో వచ్చే నిటి ఎద్దడిని తీర్చేందుకు అన్ని రకాలుగా ముందస్తు చర్యలో తీసుకొని గ్రామంలో ఎటువంటి సమస్య తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నాం అన్నారు ,ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు ,వెంకట్



అజయ్,సంతోష్,సురేష్,అనిల్,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కొమ్ముల రవీందర్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నరేందర్, నాయకులు గంగారెడ్డి, వన్నెల రాజేశ్వర్,సుంకరి విజయ్,మారుపక నరేష్,రాజేశ్వర్ గౌడ్,వాటర్ మాన్ శ్రీనివాస్, సంగా సభ్యులు గంగాధర్,శేఖర్,శ్రీనివాస్, మహిళలు పాల్గొన్నారు

# జన్మదిన వేడుకలు జరుపుకున్న ఎమ్మెల్యే

**ఆర్మూర్,మార్చి 20 ప్రజాజ్యోతి**

ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి,తన జన్మదిన వేడుకలు అంకాపూర్ నివాసంలో ఘనంగా నిర్వహించారు ఉదయం సిద్దుల గుట్టలో ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. అనంతరం ఆయనకు అర్చకుల ఆశీస్సులు ఇచ్చి ఆశీర్వదించారు. నియోజకవర్గ వ్యాప్తంగా బిజెపి కార్యకర్తలు అభిమానులు విచ్చేసి ఎమ్మెల్యే రాకేష్ రెడ్డికి శుభాకాంక్షలుతెలియజేశారు.అభిమానులు రక్తదాన శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇలాంటి జన్మదిన వేడుకలు జరుపుకోవడం నా పూర్వజన్మ సుకృతం అని తనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐదు మండలాలబిజెపిపార్టీ అధ్యక్షులు కార్యదర్శులు తో పాటు అధికారులు నియోజకవర్గ ప్రజలు తదితరులు పాల్గొన్నారు,

**ఎమ్మెల్యే పుట్టినరోజు సందర్భంగా పండ్లు పంపిణి**



అర్మూర్ ప్రభుత్వ అస్పత్రి లో ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా రోగులకు పండ్లు పంపిణీ చేసారు. అలాగే పాఠశాల లో విద్యార్థుల కు పెన్నులు బుక్కులు అందించారు. ఈ కార్యక్రమం లో బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సిరికొండలో ఆర్ఎస్ డ్యాన్స్ అకాడమీ ప్రారంభించిన తహసిల్దార్

నిజామాబాద్ రూరల్: మార్చి, 20 (ప్రజాజ్యోతి) మండల కేంద్రంలోని సిరికొండలో ఆర్ఎస్ డ్యాన్స్ అకాడమీని తహసిల్దార్ ఆర్. రవీందర్ రావు శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా అకాడమీ నిర్వాహకులు దినకర్, దివ్యరాశి, స్వాతి మాట్లాడుతూ మారుమూల ప్రాంతాల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయాలనే ఉద్దేశంతో ఈ అకాడమీని ప్రారంభించినట్లు తెలిపారు. మండల పరిధిలోని గ్రామాల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని మంచి డాన్సర్లుగా ఎదిగి పేరు ప్రతిష్టలు సంపాదించాలని ఆకాంక్షించారు. అనంతరం తహసిల్దార్ ఆర్. రవీందర్ రావు మాట్లాడుతూ.. అకాడమీ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, విద్యార్థులు చదువుతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఇటువంటి అకాడమీల ద్వారా విద్యార్థుల్లోని అంతర్గత ప్రతిభ బయటపడుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల డిప్యూటీ తహసిల్దార్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.36



## మండల ప్రజలకు రంజాన్ శుభాకాంక్షలు

### మండల సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులులచ్చావర్ సుహాసినినితిన్



**రెంజల్, మార్చ్ 20 (ప్రజాజ్యోతి ):** రెంజల్ మండలం లోని సమస్త ముస్లిం ప్రజలకు పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు రెంజల్ మండల సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు సుహాసినినితిన్ తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రంజాన్ పండుగ శాంతి, సహనం, దయ, సోదరభావానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రతి కుటుంబం ఆనందంతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ, సమాజంలో శాంతి, భద్రతల పరిరక్షణకు అందరూ తమవంతు కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు.రంజాన్ పర్వదినం ప్రతి ఇంటికి ఆనందం, ఆయుష్షు, ఐశ్వర్యం తీసుకురావాలని ఆమె ఆకాంక్షించారు.

# బడ్జెట్‌లో విద్యారంగానికి అన్యాయం

## డిటిఎఫ్ ఆగ్రహం

**నిజామాబాద్ రూరల్: మార్చి, 20 (ప్రజాజ్యోతి)**


రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తాజా బడ్జెట్‌లో విద్యారంగానికి తగిన ప్రాధాన్యం కల్పించలేదని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ (డిటిఎఫ్) జిల్లా శాఖ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. మొత్తం బడ్జెట్‌లో కేవలం 8.2 శాతం మాత్రమే విద్యారంగానికి కేటాయించడం అన్యాయమని సంఘం నేతలు విమర్శించారు.డిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎం. బాలయ్య, ప్రధాన కార్యదర్శి కె. ఓమాజీ మాట్లాడుతూ రూ.3,24,234 కోట్ల మొత్తం బడ్జెట్‌లో కేవలం రూ.26,674 కోట్లు మాత్రమే విద్యారంగానికి కేటాయించడం సరైన విధానం కాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చినా, దానిని అమలు చేయకపోవడం శోచనీయమని పేర్కొన్నారు.

గత ప్రభుత్వాన్ని అనుసరిస్తూ ఇంటిగ్రేటెడ్ స్కూల్స్, తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ పేరుతో కొన్ని పాఠశాలలపై మాత్రమే దృష్టి సారించి, సాధారణ ప్రభుత్వ పాఠశాలలను నిర్లక్ష్యం చేయడం సరికాదని వారు విమర్శించారు. విద్యారంగ అభివృద్ధి కోసం కనీసం 20 శాతం నిధులు కేటాయించి ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలని డిటిఎఫ్ డిమాండ్ చేసింది.

ఇక 01.07.2023 నుండి అమలు చేయాల్సిన పిఆర్‌సి గడువు ముగిసి 32 నెలలు కావస్తున్నప్పటికీ, ఇప్పటివరకు సంబంధిత నివేదికను పొందకపోవడం, బడ్జెట్‌లో ఆ అంశాన్ని ప్రస్తావించకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే 2024 మార్చి నుండి పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయులు, ఉద్యోగుల పెన్షన్ బకాయిల చెల్లింపుల విషయంలో కూడా బడ్జెట్‌లో స్పష్టత లేకపోవడం సరికాదన్నారు.

విద్యాశాఖను స్వయంగా నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి విద్యారంగంపై తగిన దృష్టి సారించకపోవడం ద్వారా అభివృద్ధి ఎలా సాధ్యమవుతుందో ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం విద్యారంగ కేటాయింపులపై పునరాలోచన చేసి నిధులను పెంచాలని డిటిఎఫ్ నాయకులు కోరారు.

# రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే భూపతి రెడ్డి



**నిజామాబాద్ రూరల్: మార్చి, 20 (ప్రజాజ్యోతి)**

పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు విడుదల చేసిన ప్రకటనలో ఆయన రంజాన్ పండుగను నియమనిష్టలతో, భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని సూచించారు.

హిందూ--ముస్లిం సోదరులు గంగా--జమునా తెహజీబ్ భావనతో ఐక్యంగా వర్ధిల్లాలని ఆకాంక్షించారు. పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకుంటూ పరస్పర సౌహార్దాన్ని పెంపొందించాలని పిలుపునిచ్చారు.

నియోజకవర్గ ప్రజలపై ఎల్లప్పుడూ భగవంతుని ఆశీస్సులు ఉండాలని, అందరూ సుఖసంతోషాలతో జీవించాలని కోరారు. రంజాన్ మాసంలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇఫ్తార్ విందులు, ఈద్ ముబారక్ కిట్ల పంపిణీ ద్వారా పండుగ విశిష్టతను చాటి చెప్పిందని పేర్కొన్నారు.

సర్వమతాలను సమాన దృష్టితో చూసే ఏకైక పార్టీ కాంగ్రెస్ అని ఎమ్మెల్యే భూపతి రెడ్డి తెలిపారు.

# జిల్లా కాంగ్రెస్ కమిటీ నూతన కార్యవర్గం నియామకం

## రూరల్ నియోజకవర్గానికి అధిక ప్రాతినిధ్యం

నిజామాబాద్ రూరల్: మార్చి 20 (ప్రజాజ్యోతి) నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ నూతన కార్యవర్గాన్ని ప్రకటిస్తూ పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నూతన కార్యవర్గంలో నిజామాబాద్ రూరల్ నియోజకవర్గానికి చెందిన నాయకులకు అత్యధిక ప్రాతినిధ్యం కల్పించడం విశేషంగా నిలిచింది.

ఈ సందర్భంగా నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి నూతనంగా నియమితులైన సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే నియోజకవర్గ నాయకులకు అవకాశం కల్పించిన పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

నూతన కార్యవర్గం పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, కష్టపడి పనిచేసే వారికి పార్టీలో ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఉంటుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఇందుకు నిదర్శనమే ఈ నియామకాలు అని పేర్కొన్నారు.

**డీసీసీ ఉపాధ్యక్షులు**

కురపాటి గంగాధర్ (డిచ్‌పల్లి మండలం అమృతాపూర్), తారాచంద్ నాయక్ (డిచ్‌పల్లి మండలం రాంపూర్), ఆర్మూర్ చిన్న బాల్‌రాజ్ (ధర్పల్లి మండలం)

**డీసీసీ ప్రధాన కార్యదర్శులు**

వెల్మ భాస్కర్ రెడ్డి (సిరికొండ మండలం గడ్కోల్), పొలసాని శ్రీనివాస్ (డిచ్‌పల్లి మండలం కమలాపూర్), అప్పల రాజన్న (జక్రాన్‌పల్లి మండలం సికింద్రాపూర్), గొల్ల ఎర్రన్న (సిరికొండ మండలం రావుట్ల), పరిపెల్లి గంగారెడ్డి (సిరికొండ మండలం), కేతావత్ జయలలిత (ధర్పల్లి మండలం డిబి తండా), బున్నె రవి (మోపాల్ మండలం కంజర్), పైస ఎల్లయ్య (నిజామాబాద్ రూరల్ మండలం కొత్తపేట్)



స్పోక్స్‌పర్సన్

గోర్కంటి లింగన్న (మోపాల్ మండలం సింగంపల్లి)

డీసీసీ కార్యదర్శులు

సుజాత మడం (డిచ్‌పల్లి మండలం రాంపూర్), జహుర్ అహ్మద్ (డిచ్‌పల్లి మండలం కొరట్‌పల్లి), మహమ్మద్ సాదుల్లా (డిచ్‌పల్లి మండలం), జైడి చిన్నారెడ్డి (జక్రాన్‌పల్లి మండలం), కేతవత్ మోహన్ నాయక్ (మోపాల్ మండలం ఎల్లమ్మకుంట), కంటెగారి కిరణ్ రావు (మోపాల్ మండలం న్యాల్కల్), గుట్టమీది గంగాధర్ (నిజామాబాద్ గంగస్తాన్), తలారి సుధాకర్ (ఇందల్వాయి మండలం ఎల్లారెడ్డిపల్లి), పి. మహేందర్ (ధర్పల్లి మండలం ధమన్నపేట్), మోత్కూరి నవీన్ గౌడ్ (ఇందల్వాయి మండలం), సుగ్గెం కరుణాకర్ (ఇందల్వాయి మండలం లింగాపూర్), కర్దురాం సాయికుమార్ (మోపాల్ మండలం తానా ఖుర్ద్)

జిల్లా కాంగ్రెస్ కమిటీ నూతన కార్యవర్గం నియామకంతో పార్టీకి మరింత బలపాటు చేకూరుతుందని నాయకులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# ఉగాది పర్వదినం సందర్భంగా ఘనంగా పంచాంగ శ్రవణం

**నిజామాబాద్ రూరల్ : మార్చి, 20 (ప్రజాజ్యోతి)**

పరాభవ నామ సంవత్సరం ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని సిరికొండ మండల కేంద్రంలోని గురువారం పెద్ద హనుమాన్ ఆలయంలో పంచాంగ శ్రవణం కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయి ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

ఈ సందర్భంగా వేదపండితుడు శ్రీకాంత్ శర్మ పంతులు భక్తులకు నూతన సంవత్సర పంచాంగాన్ని శ్రావణం చేసి వినిపించారు. పరాభవ నామ సంవత్సరానికి సంబంధించిన విశేషాలను వివరించడంతో పాటు, గ్రహాల గోచారాలు, వాటి ప్రభావం ప్రజల జీవన విధానంపై ఎలా ఉంటుందో స్పష్టంగా వివరించారు. అలాగే వివిధ రాశుల వారికి కలిగే ఫలితాలు, ఆదాయం--వ్యయం పరిస్థితులు, వ్యవసాయం, వాణిజ్యం, ఉద్యోగ, వ్యాపార రంగాలపై గ్రహాల ప్రభావం గురించి విశ్లేషణాత్మకంగా తెలియజేశారు.

అదేవిధంగా సంవత్సరంలో వచ్చే ముఖ్యమైన పండుగలు, అమావాస్యలు, పౌర్ణములు, శుభముహూర్తాలు వంటి అంశాలను కూడా భక్తులకు వివరించారు. కొత్త సంవత్సరంలో శాంతి, సౌఖ్యం, ఐశ్వర్యం ప్రజలందరికీ కలగాలని ఆకాంక్షించారు. పంచాంగ శ్రవణం కార్యక్రమాన్ని ఆసక్తిగా తిలకించిన భక్తులు కొత్త సంవత్సరంపై ఆశాభావం వ్యక్తం చేశారు. ఉగాది పర్వదినం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించగా, అనంతరం భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, వీడీసీ కమిటీ చైర్మన్ ఇందూరు స్వామి, వైస్ చైర్మన్ ఎదురుగట్ల రామస్వామి, కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువతతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఉగాది పండుగను గ్రామ ప్రజలు ఐక్యతతో, ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు



## ఇస్రోజీవాడి గ్రామంలో జడ కొప్పు ఎడ్ల బండ్ల ఊరేగింపు

కామారెడ్డి రూరల్ మార్చి 20 ప్రజా జ్యోతి

కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామంలో ఉగాది పండుగను పురస్కరించుకుని గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో సంప్రదాయాలకు అనుగుణంగా జడకొప్పు కోలాటం, ఎడ్లబండ్ల ఊరేగింపు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. గ్రామంలోని ప్రధాన వీధుల గుండా సాగిన ఈ ఊరేగింపు సందడి వాతావరణాన్ని సృష్టించింది. భజన బృందాల గానాలు, భక్తి పాటలు కార్యక్రమానికి మరింత ఆధ్యాత్మిక వాతావరణాన్ని కలిగించాయి. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉగాది పండుగను ఆనందంగా జరుపుకున్నారు. ట్రాక్టర్ యూనియన్లు, యువకులు, మహిళలు, పెద్దలు అందరూ కలిసి ఈ వేడుకల్లో భాగస్వామ్యమై గ్రామ ఐక్యతను చాటిచెప్పారు.

ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ ఉగాది పండుగ మన సంస్కృతి, సంప్రదాయాల ప్రతీక అని, ఇలాంటి కార్యక్రమాలు గ్రామీణ సంస్కృతిని కాపాడటంలో ముఖ్య పాత్ర పోషిస్తాయని తెలిపారు. మొత్తం మీద ఇస్రోజీవాడి గ్రామంలో ఉగాది వేడుకలు ఉత్సాహంగా, శోభాయమానంగా జరిగాయి.



## కన్నారెడ్డి గ్రామ శివారులో రోడ్డు ప్రమాదం...

**-భార్య, భర్తలకు తీవ్ర గాయాలు...**

**నాగిరెడ్డిపేట్,మార్చి20(ప్రజాజ్యోతి):**

నాగిరెడ్డిపేట మండలంలోని కన్నారెడ్డి గ్రామ శివారులో శుక్రవారం రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ రోడ్డు ప్రమాదంలో భార్యాభర్తలు తీవ్ర గాయాల పాలయ్యారు.ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం జానకంపల్లి గ్రామానికి చెందిన బట్టు లక్ష్మయ్య,అతని భార్య పెంటమ్మలు తమ ద్విచక్ర వాహనంపై మండల కేంద్రం నుంచి జానకంపల్లి కి వెళ్తున్న క్రమంలో ఉండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్నాయని ఈ రోడ్డు ప్రమాదంలోభార్యాభర్తలిద్దరూ తీవ్రంగా గాయాల పాలయ్యారని,చికిత్సనిమిత్తం ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై తెలిపారు.



## ముస్లింలకు ఇఫ్తార్ విందు ఇచ్చిన ఉప సర్పంచ్ గ్యామ శోభన్



**నిజామాబాద్ రూరల్: మార్చి, 20 (ప్రజాజ్యోతి)**

రంజాన్ మాసం సందర్భంగా సిరికొండ మండల కేంద్రంలోని మజీద్ వద్ద ముస్లిం సోదరులకు ఉపసర్పంచ్ గ్యామ శోభన్ శుక్రవారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఉపవాసం ముగించిన వారికి సాదరంగా విందు అందజేశారు. ఈ సందర్భంగా శోభన్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం రంజాన్ పర్వదినం చివరి రోజున ఉపవాస దీక్షలో ఉన్నవారికి ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం ఆనవాయితీగా కొనసాగిస్తున్నామని తెలిపారు. హిందూ--ముస్లిం సౌహార్దం నిలబెట్టేందుకు అందరం కలిసి మెలిసి ఉండాలని, "హిందూ ముస్లిం భాయి భాయి" భావనతో సమాజంలో ఐక్యతను పెంపొందించాలని అన్నారు. పండుగను శాంతి, సామరస్య వాతావరణంలో భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ముస్లిం సోదరులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మొట్టల రామ్, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీపీ

**కాంగ్రెస్ పార్టీ మండల ధ్యక్షుడు మోబిన్ ఖాన్.**



**రెంజల్,మార్చి, 20 (ప్రజాజ్యోతి) :**

పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా రెంజల్ మండల ప్రజలకు కాంగ్రెస్ పార్టీ మండలధ్యక్షుడు, మాజీ ఎంపీపీ మోబిన్ ఖాన్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు విడుదల చేసిన ప్రకటనలో ఆయన రంజాన్ పండుగను నియమనిష్టలతో, భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని సూచించారు. హిందూ--ముస్లిం సోదరులు గంగా--జమునా తెహజీబ్ భావనతో ఐక్యంగా వర్ధిల్లాలని ఆకాంక్షించారు. పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకుంటూ పరస్పర సౌహార్దాన్ని పెంపొందించాలని పిలుపునిచ్చారు. మండల ప్రజలపై ఎల్లప్పుడూ భగవంతుని ఆశీస్సులు ఉండాలని, అందరూ సుఖసంతోషాలతో జీవించాలని కోరారు. రంజాన్ మాసంలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇఫ్తార్ విందులు, ఈద్ ముబారక్ కిట్ల పంపిణీ ద్వారా పండుగ విశిష్టతను చాటి చెప్పిందని పేర్కొన్నారు. సర్వమతాలను సమాన దృష్టితో చూసే ఏకైక పార్టీ కాంగ్రెస్ అని అయన తెలిపారు.

## పల్లెబోగూడ తండాలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం

**నాగిరెడ్డిపేట్,మార్చి16(ప్రజాజ్యోతి):**

మండలంలోని పల్లె బోగూడ తండా గ్రామనికి చెందిన ధానవత్ గంసి ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎల్లారెడ్డి నియోజకవర్గ ఆత్మకమిటీ వైస్ చైర్మన్ హాజరై,సర్పంచ్ పార్వతి శంకర్ తో కలిసి గృహప్రవేశాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని అన్నారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆధ్వర్యంలో నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకోపోతుందని, పేదలకు సొంత ఇంటి కలను నెరవేర్చేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకం ఎంతో ఉపయోగపడుతుందని, పేదోడి ఆత్మ గౌరవం ఇందిరమ్మ ఇండ్లు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్,పంచాయతీ పాలకవర్గ సభ్యులు, నాయకులు బన్సీ,హరి నంద్యా తదితరులు పాల్గొన్నారు.

